భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

- జిల్లాలోని ఆయా చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

నాగర్‌కర్నూల్ టౌన్ : చర్చిలో మాట్లాడుతున్న డాక్టర్ రెవరెండ్

కొల్లాపూర్ రూరల్/లింగాల/నాగర్‌కర్నూల్‌టౌన్/కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్/వెల్దండ/అమ్రాబాద్/పెద్దకొత్తపల్లి/బల్మూరు/బిజినేపల్లి/తిమ్మాజిపేట/దోమలపెంట, డిసెంబర్ 25 : కొల్లాపూర్ పట్టణంలో యేసు క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని చుక్కాయిపల్లి కాలనీలో ఉన్న చర్చిలో క్రైస్తవులు నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే లింగాల మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను బుధవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. లింగాల మండల కేంద్రంలోని 1, 9వ వార్డులో ఏర్పాటు చేసిన చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరుపతయ్య క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా దేవుని వాక్య ప్రదేశం చేయడానికి ప్రసంగీలుగా హైదరాబాద్ నుంచి డాక్టర్.రెవరెండ్, విజయ్ భూషణం హాజరై క్రిస్మస్ కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన క్రీస్‌మస్ వేడుకలో కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై క్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ ప్రపంచ శాంతికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి మండలం మార్చాల, సత్యసాయినగర్, జిల్లెల్ల, తర్నికల్, పంజుగుల, రఘుపతిపేట గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వెల్దండ మండల కేంద్రంతోపాటు రాచూర్, గుండాల, చెదురుపల్లి, పెద్దాపూర్, కొంట్ర తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్స్ చర్చీల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చారకొండ మండలంలోని గోకారం, బొమ్మలగుడిసెలు, జూపల్లి తదితర గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినం వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పెద్దకొత్తపల్లి, బల్మూరు మండల కేంద్రాల తోపాటు ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్ల గ్రామంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ చర్చిలో ప్రత్యేక పార్థనలు చేశారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియాజేశారు. బిజినేపల్లి మండలంలోని మంగనూరు, బిజినేపల్లి, పాలెం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను జరుపుకొన్నారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తిమ్మాజిపేట మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ శాంతి, సామరస్యంగా జీవించాలన్నారు. దోమలపెంట, అమ్రాబాద్, వటువర్లపల్లి, దోమలపెంట, ఈగలపెంటల గ్రామాల్లో క్రైస్తవులు చర్చిల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామచందర్ యాదవ్, జంబులయ్య, శేషయ్య, నరేందర్, చర్చి చైర్మన్ సంపత్‌కుమార్, సెక్రటరీ విజయ్‌కుమార్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, రాజు, యాదగిరి, రవి, ఆనంద్, శ్యామ్, ప్రసాద్, మాజీ సర్పంచ్ రాధ, మాజీ ఎంపిటిసీ రవికుమార్, యేసు, విజయ్, రమేశ్, భాస్కర్ విండో చైర్మన్ నర్సయ్య, ప్రియాంక, గణేశ్, సువర్ణ, రేవతి, ఆంజనేయులు, నాయకులు సుభాశ్, భాస్కర్, శ్రీను, క్రైస్తవ కేంద్ర సంఘం ఫాస్టర్ డాక్టర్ ఆశీర్వాదం, ఈగలపెంట యునైటెడ్ చర్చిలు ఫాస్టర్ శ్రీనివాస్, ఆనంద్, జ్యోతి, ఏసురత్నం, అంకీనెడు, రవి, పాల్గొన్నారు.



అచ్చంపేట: మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న క్రైస్తవులు

సమాజానికి ఆదర్శం యేసుక్రీస్తు బోధనలు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, డిసెంబర్ 25 : యేసుక్రీస్తు బోధనలు సమాజాన్ని ప్రభావతం చేస్తున్నాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం క్రైస్తవుల పవిత్రమైన క్రిస్మస్ పండుగను అచ్చంపేట డివిజన్‌లో ఘనంగా జరుపుకొన్నారు. డివిజన్‌లోని క్రైస్తవులు ఆయా చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని పలు చర్చీలను గువ్వల బాలరాజు సందర్శించి ప్రార్థనలు చేశారు. బోధనలు సమాజానికి ఆదర్శంగా నిలువడంతో పాటు బోధనలు మానవత్వాన్ని చాటడంతో పాటు క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన యేసు జీవనగమనం స్ఫూర్తిగా పొందాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాలుగుకాలలపాటు తెలంగాణ ప్రజలకు సేవలు అందించే విధంగా యేసుక్రీస్తు ఆశీర్వాదం ఉండేవిధంగా ప్రార్థనలు చేయాలని కోరారు. పట్టణంలోని పలు చర్చీల్లో సీబీఎం ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ, నాయకులు సందర్శించి ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులకు శుభాకాంక్షల తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, కుతుబొద్దీన్, శంకర్ మాదిగ, వంశీనాయక్, సుల్తాన్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

దోమలపెంట : బోధిస్తున్న క్రైస్తవ కేంద్ర సంఘం పాస్టర్ ఆశీర్వాదం

పెద్దకొత్తపల్లి : వెన్నచెర్లలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు

అచ్చంపేటరూరల్, డిసెంబర్ 25 : గిరిజన శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఉపాధ్యాయులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపిత సమ్మెలో భాగంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణను కలిశామని తమ డిమాండ్‌లను ప్రభు త్వం దృష్టికి తీసుకవెళ్లాలని ఆయన కోరినట్లు తెలిపారు. జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి ల్లా అధ్యక్షుడిగా రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు రాజేశ్, స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగజ్యోతి, రేణుక, అనురాధ, శంకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వెల్దండ, డిసెంబర్ 25 : సీఎం సహాయ నిధి పేదలకు వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన యాదగిరికి మంజూరైన రూ.19వేలు సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. అంతకముందు మండలంలోని రాచూర్‌తండాలో మృతి చెందిన ముడావత్ రవి కుటుంబాన్ని పరామర్శించారు. మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, హరికిషన్, వెంకటయ్య గౌడ్, సంజీవ్‌కుమార్, పర్వత్‌రెడ్డి, శ్రీను ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగి

కల్వకుర్తిరూరల్, డిసెంబర్ 25 : కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో దొరికిన పర్సును తిరిగి బాధితురాలికి కల్వకుర్తి ఆర్టీసీ ఉద్యోగి బుధవారం అప్పగించారు. కల్వకుర్తి బస్టాండ్‌లో మంగళవారం కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన అమృతమ్మ తన పర్సును పోగొట్టుకున్నది. పర్సును గమనించిన ఆర్టీసీ ఉద్యోగి మల్లయ్య పర్సులో చూడగా రూ.4వేల నగదు ఫోన్ బుక్‌లో నెంబర్ల ఆధారంగా సమాచారం ఇవ్వడంతో అమృతమ్మ పర్సును ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా మల్లయ్యను డీఎం సుభాషిణి, పలువురు అభినందించారు.

రామస్వామికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 25 : జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 2009 బ్యాచ్‌కి చెందిన ఏఆర్‌పీసీ 1094 ఎస్పీ డ్రైవర్ రామస్వామి అంత్యక్రియలు జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించిన ఆయన అంత్యక్రియలో అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ పాల్గొన్ని నివాళులర్పించారు. రామస్వామి మృతి చెందడం తీరని లోటని తెలిపారు. అంత్యక్రియలో సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

గువ్వలను కలిసిన బీఆర్ ఎస్ నాయకులు

గువ్వలను కలిసిన బీఆర్ఎస్ యువ నాయకులు

అచ్చంపేటరూరల్, డిసెంబర్ 25 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మండలంలోని హజీపూర్ శివారులో గల శ్రీసాయి దాబా వద్ద బుధవారం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో యువకులు మర్యాద పూర్వకంగా కలిశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో గువ్వల పర్యటించి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులను కలుగుకొని గ్రామాల్లో పార్టీ పరిస్థితి ఏడాదిలో కాంగ్రెస్ పాలన ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి దిశ నిర్దేశం, సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు కోళ్ల శంకర్‌మాదిగ, వంశీనాయక్, పిల్లి బాలరాజు, అనిల్, రాజు పాల్గొన్నారు.

మనుధర్మశాస్త్రం ప్రతులు దహనం

మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

అచ్చంపేట, డిసెంబర్ 25 : సమాజానికి అంటరానివారిగా వివక్షతతో మనుధర్మశాస్త్రం తాండవిస్తుందని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ముద్దు నూరి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుధర్మశాస్త్రం ప్రతులను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో మనిషిని మనిషిగా చూడనటువంటి దౌర్భాగ్య పరిస్థితులు దేశంలో నెలకొన్నాయని, భారతదేశంలోని మూలవాసులరాజ్యాలను కబళించి బానిసలుగా తయారు చేసి ఊరికి దూరంగా మనుధర్మశాస్త్రం పనిచేస్తుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం నవసమాజ నిర్మాణం, మనుషులంతా ఒక్కటేఅనే అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగింపులో భాగంగా మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేస్తున్నట్లు తెలిపారు. దేశం వెనుకబాటుతనానికి కులమే, హిందువులు ఆరాధించే మతం భారతదేశం మినహా మిలిగిన చిన్న దేశాలలో ఎక్కడ కనిపించదన్నారు. కార్యక్రమంలో ప్రజా, కులసంఘాల నేతలు నారాయణ, విజయమోహన్, గోరటి ఆనిల్‌కుమార్, జక్క రామస్వామి, ఎడ్ల సుల్తాన్, గడ్డం దేవస్వామి, కిన్నెర పాండు, సుధాకర్, చంద్రశేఖర్, జగన్, శివకుమార్, గణేశ్ పాల్గొన్నారు.

భక్తి మార్గం ముఖ్యం

భక్తులకు ప్రవచలను చెప్పుతున్న దేవనాథ్ జీయర్

బల్మూరు, డిసెంబర్ 25 : ప్రజలకు భక్తి మార్గం ఎంతో ముఖ్యమని త్రిదండీ దేవనాథ్ జీయర్ స్వామి అ న్నారు. బుధవారం మండలంలోని అనంతవరం గ్రామం లో నూతన రామాలయ నిర్మాణానికి ఆయ న భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి తిరుమల తి రుపతి దేవాస్థానం నుంచి రూ.10లక్షలు మంజూరు చేసిందన్నారు. అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో బడి ఎంతో అవసరం ఉందో భక్తిమార్గం కోసం గుడి అంతే అవసరం ఉందన్నారు. గ్రామంలో భజనలు చేస్తే చాలా ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించా రు. కార్యక్రమంలో జహంగీర్, పద్మయ్య, కొండల్, శ్రీరాంనాయక్, గోపాల్, శివప్రసాద్, వెంకట్‌స్వామి, కృష్ణ య్య, నారాయణ పాల్గొన్నారు.

28న ప్రమాణస్వీకారం

అచ్చంపేట, డిసెంబర్ 25 : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా గంగాపురం రాజేందర్ ఈనెల 28న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. నూతన గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవంతోపాటు గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు పాల్గొంటారని రాజేందర్ పేర్కొన్నారు. ప్రమాణస్వీకారోత్సహనికి విద్యావంతులు, మేధావులు అందరు పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తాడూరు, డిసెంబరు 25 : మండలంలోని లచ్చిరాంతండా గ్రామ సమీపంలోని నాగర్‌కర్నూల్–జడ్చర్ల ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి సిర్సవాడ గ్రామానికి చెందిన భార్యాభర్తలు సంవత్సరపు బాలుడితో బైక్‌పై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న వాహనం లైట్ వెళ్తురుకు కనిపించకపోవడంతో కింద పడిపోయారు. దీంతో బైక్‌పై ఉన్న జంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆటోలో హుటాహుటిన నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బిజినేపల్లి, డిసెంబర్ 25 : మండలంలోని వడ్డేమాన్ గ్రామానికి చెందిన కమలాబాయి కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు రాజేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో నాయకులు వెంకటేశ్, భాస్కర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

జ్ఞాన దినోత్సవ సభను విజయవంతం చేద్దాం

అంబేద్కర్ చౌరస్తాలో జ్ఞాన దినోత్సవ సభ గురించి మాట్లాడుతున్న రెడ్డపాకుల శివశంకర్

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 25 : నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో వచ్చే జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జ్ఞాన దినోత్సవ సభ గోడపత్రికలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ఈ దేశంలో ఎన్నో అవమానాలను, వేధింపులను, దాడులను ఎదుర్కొని ఆడపిల్లల్ని విద్య వైపు నడిపించిన మహాయోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఇవాళ కోట్లాదిమంది ఆడ పిల్లలు చదువుకొని చైతన్యవంతులు అవుతున్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా స్వేరోస్ ఆధ్వర్యంలో వచ్చే జనవరి 3న హనుమకొండ జిల్లా పరకాల గ్రామంలో ఎంఎన్ రావు ఫంక్షన్ హాల్‌లో జరపనున్నట్లు తెలియజేశారు. పెద్ద ఎత్తున జిల్లా స్వేరోస్ నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ మబ్బు రాము, జిల్లా సోషల్ మీడియా కమాండ్ సంపత్‌కుమార్, అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షుడు కృష్ణ, తెలకపల్లి మండలాధ్యక్షుడు ధర్మరాజు, బాలకృష్ణ, శివ, శ్రీకాంత్, రేణయ్య, గణేశ్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 25 : టీఎస్ యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో జరిగిన జిల్లా 5వ విద్యా వైజ్ఞానిక మహాసభల సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శ్రీధర్‌శర్మ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రంజిత్‌కుమార్, వెంకటేశ్ ప్రకటించారు. మొత్తం 15మంది జిల్లా ఆఫీస్ బేరర్లతో జిల్లా ఉపాధ్యక్షుడుగా తిరుపతయ్య, ఉపాధ్యక్షురాలిగా రమాదేవి, జిల్లా కోశాధికారిగా బాలరాజు, జిల్లా కార్యదర్శులుగా చిన్నయ్య, కే.శంకర్, చంద్రశేఖర్, మహేశ్‌బాబు, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, నెహ్రూప్రసాద్, రాజాబాయి, శశికళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, డాక్టర్ శ్రీధర్ శర్మలు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడుతామన్నారు. మహాసభలల్లో 20మండలాల నుంచి 250కి పైగా ఉపాధ్యాయ విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

వెల్దండ, డిసెంబర్ 25 : ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శ్రీను అన్నారు. బుధవారం వెల్దండ మండలం కుప్పగండ్లలో వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, కుప్పగండ్ల యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా దాదాపు 40మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ మదన్‌గౌడ్, క్లబ్ సభ్యులు జనార్దన్‌రెడ్డి, ల క్ష్మారెడ్డి, నర్సింహ, రమేశ్, పరమేశ్, పాషా, శేఖర్‌రెడ్డి, శారదమ్మ, చక్రవర్తి గౌడ్, నందుగౌడ్, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

జాతీయ పురస్కారానికి మైలారం వాసి ఎంపిక

రవిప్రకాశ్

బల్మూరు, డిసెంబర్ 25 : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన హర్మల్ రవిప్రకాశ్‌ను పుడమి జాతీయ విశిష్ట పురస్కారానికి బుధవారం ఎంపిక చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. నల్లమల ప్రాంతానికి చెందిన పురస్కారానికి ఎంపిక కావడంతో గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 29న ఖమ్మం పట్టణంలో జరిగే కా ర్యక్రమంలో మంత్రులు విక్రమార్క, శ్రీనివాసురెడ్డి, నాగేశ్వర్‌రావులచే పురస్కారం అందుకుంటాడని గ్రామస్తులు పేర్కొన్నారు.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 25 : సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ బుధవారం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు. సమ్మె చేస్తున్న ఎస్ఎస్‌సీ ఉద్యోగులను తక్షణమే పిలిచి చర్చి వారి న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్, నాయకులు అశోక్, మధు, కాశన్న, తారిసింగ్, సత్యనారాయణ, శివరాం, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లోమగ్రంథి వ్యాధిపై పరిశోధన చేసిన డాక్టర్ చైతన్య

అచ్చంపేట, డిసెంబర్ 25 : అచ్చంపేటకు చెందిన ప్రముఖ వైద్యుడు చైతన్య పేగులకు సంబంధించిన క్లోమగ్రంథి వ్యాధిపై అధ్యయనం చేశారు. మొదటిసారిగా వ్యాధిని గుర్తించి ఆ వ్యాధిని మందులు, శస్త్రచికిత్సతో నయం చేయొచ్చని వైద్యరంగంలో అద్భుతాన్ని ఆవిష్కరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సర్జన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సులో పాల్గొని క్లోమగ్రంథి వ్యాధిపై అధ్యయనం చేసిన సైంటిఫిక్ నివేదికను సమర్పించారు. పేగులకు సంబంధించిన క్లోమగ్రంథి వ్యాధి రావడానికి గల కారణాలు, శస్త్రచికిత్స చేసే విధానం తదితర అంశాలపై పరిశోధన చేసినట్లు తెలిపారు. నల్లమలలో పుట్టిపెరిగి ప్రపంచంలోనే కొత్తవ్యాధిపై పరిశోధన చేసి జాతీయసదస్సులో పాల్గొనే ఉన్నతస్థాయికి ఎదిగి నల్లమల ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన డాక్టర్ చైతన్యను బుధవారం స్థానికులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు, వెంకటేశ్, రవీందర్, మనోహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర కర్తకు సన్మానం

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 25 : బాపుబాటలో సత్యశోధన అనే అంశంపై వెయ్యి కిలో మీటర్ల పాదయాత్రను చేపట్టిన విశ్రాంత డీఈవో విజయకుమార్ నాగర్‌కర్నూల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో ఆయనను సన్మానించారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ తన నిరాడంబర జీవితంతో, అహింసా సిద్ధాంతంతో ప్రపంచాన్ని తన వైపునకు మలుపుకున్నారని, దేశ స్వాతంత్రోద్యమానికి నాయకత్వం నిర్వహించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు చెన్నయ్య, పాండు, మధన్ మోహన్ పాల్గొన్నారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

వెల్దండ, డిసెంబర్ 25 : మండలంలోని కుప్పగండ్లలో భారత మాజీ ప్రధాని అటల్ బీహర్ వాజ్‌పేయి విగ్రహాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, యూపీ బీజేపీ నేత చంద్రశేఖర్‌జీ ముఖ్య అతిథిగా హాజరై అవిష్కరించారు. అలాగే అటల్ పార్కును ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్‌రెడ్డి, యాదగిరి, సర్పంచ్ శారదమ్మ, మట్ట పరమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.